నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 2 నవంబర్ 2024 10 పేజీలు

### జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో
## కౌన్సిలర్ పోస్ట్ భర్తీలో అక్రమాలు

- ఏఆర్‌టి సెంటర్‌లో జరిగినట్టు ఆరోపణలు
- పరీక్షలో ప్రశ్నా పత్రాల లీక్
- ఆందోళనలో అభ్యర్థులు






**సూర్య జగిత్యాల**

జగిత్యాల ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏఆర్ టి సెంటర్లో కౌన్సిలర్ పోస్ట్ భర్తీలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాసుపత్రిలోని ఎయిడ్స్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటుచేసిన ఐసిటిసి పరిధిలో కొనసాగుతున్న యాంటీరిట్రో వైరల్ థెరపి సెంటర్లో ఒక కౌన్సిలర్ పోస్ట్‌కు (మిగతా 2లో)

### బీసీల లెక్క తేల్చేందుకే..
## సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ

- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- పలు విజ్ఞప్తులు స్వీకరణ




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర జనాభాలో బీసీల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.స్థానిక సంస్థల (మిగతా 2లో)



### పెరుగుతున్న ధరలకు అనుగుణంగా
## డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల పెంపు

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- గురుకుల విద్యార్థులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భారీగా ధరలు పెంచడం జరిగిందనీ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని శర్మనగర్ బీసీ గురుకులలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యతించారు.ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా విద్యార్థులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఓపెన్ మార్కెట్ లో అనేకంగా ధరలు పెరిగినప్పటికీ విద్యార్థుల మెస్ చార్జీలు పెరగలేదు. ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నేను విద్యార్థి నాయకుడిగా పిల్లలకు మెస్ చార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల తరుపున ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.డైట్ చార్జీలు 3 నుంచి (మిగతా 2లో)



సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సూర్య
ప్రొ।। ఎస్.కే అహ్మద్
కిసాన్ ఆగ్రో ట్రేడర్స్, ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్
ఓల్డ్ బస్‌స్టాండ్, ఎడపల్లి, (గ్రా।।&మం।।),
నిజామాబాద్ జిల్లా
ఫోన్: 99894 63499

ఎడపల్లి బీజేపీ నాయకులకు, మండల ప్రజలకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, సూర్య యాజమాన్యానికి 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో కౌన్సిలర్ పోస్ట్ భర్తీలో అక్రమాలు..?

**(మొదటి పేజి తరువాయి)**

ఎంఏ సోషియాలజీ ఎం ఎస్ డబ్ల్యూ అర్హత కలిగి ఉన్న అభ్యర్థుల నుండి అక్టోబర్ 1, 2024 నుండి అక్టోబర్ 7, 2024 వరకు దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 52 మంది ధరఖాస్తు చేసుకోగా 51 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరికి అక్టోబర్ 11న రాత పరీక్ష నిర్వహించారు. అత్యధిక మార్కులు వచ్చిన వ్యక్తికి కౌన్సిలర్ పోస్ట్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒప్పంద ప్రాతిపదికన నియమింపబడ్డ ఈ కౌన్సిలర్ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు చికిత్స పొందడం, పోషకాహారం తీసుకోవడం, జాగ్రత్తలు పాటించడం వంటి అంశాల పై రోగులకు కౌన్సిలింగ్ చేయాలి. ఇందుకు గాను నెలకు రూ 21000 చొప్పున జీతం చెల్లిస్తారు.

**- అక్రమాలు జరిగింది ఇలా**




ఏ ఆర్ టి సెంటర్లో కౌన్సిలర్ పోస్ట్ భర్తీకి నిర్వహించాల్సిన పరీక్షలో ప్రశ్నాపత్రాలను ఏ ఆర్ టి, ఐసిటిసిలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగి అధికారులను మచ్చిక చేసుకొని వారు తయారు చేసిన ప్రశ్నా పత్రాలను తానే స్వయంగా ఏ ఆర్ టి సెంటర్లోనే జిరాక్స్ తీసినట్టు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా ప్రశ్నాపత్రాలను అధికారులు తీసుకురావాల్సి ఉండగా సదరు ఉద్యోగి పరీక్షా కేంద్రానికి తీసుకురావడమే కాకుండా తాను కూడా పరీక్ష రాయడం గమనార్హం. కాగా పరీక్ష సూపరిండెంట్ సమక్షంలో జరగాల్సి ఉండగా అలా జరగలేదని, అభ్యర్థులకు వచ్చిన మార్కులు డిస్ ప్లే చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రశ్నాపత్రాలను జిరాక్స్ చేసి పరీక్ష జరిగే రోజు ప్రశ్న పత్రాలను వెంట తీసుకువచ్చి పరీక్ష రాసిన ఉద్యోగిని అధికారులు కౌన్సిలర్ గా నియమించడం కొసమెరుపు. కౌన్సిలర్ ఉద్యోగం భర్తీల వేరే ఉద్యోగం చేస్తున్న వారికి అవకాశం లేదనే నిబంధన ఉండగా కౌన్సిలర్ గా నియమింపబడ్డ ఉద్యోగి ఐసిటిసి విభాగంలో టెంపరరీగా పనిచేస్తుండగా అతనితో ఇటీవలే రాజీనామా చేపించి మళ్లీ కౌన్సిలర్ గా తీసుకోవడం వెనుక అధికారుల పాత్ర స్పష్టంగా కనిపిస్తుందని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. అవసరమైతే కౌన్సిలర్ పోస్ట్ భర్తీలో జరిగిన అక్రమాలపై కోర్టుకు వెళ్ళడానికి పలువురు అభ్యర్థులు సమాయత్తం అవుతున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటీవల జరిగిన పరీక్షను రద్దు చేసి మరోసారి పరీక్ష నిర్వహించి పారదర్శకంగా కౌన్సిలర్ పోస్ట్ భర్తీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

## ఎలాంటి అక్రమాలు జరగలేదు

**- డాక్టర్ పవన్ నోడల్ అధికారి, ఏ ఆర్ టి సెంటర్**

కౌన్సిలర్ పోస్ట్ భర్తీలో ఎలాంటి అక్రమాలు జరగలేదు. ప్రశ్నపత్రాలను తానే స్వయంగా న్యాకో టీంతో కలిసి తయారు చేసి ఇవ్వడం జరిగింది. పోస్టుల భర్తీలో అక్రమాలకు తావులేదు. పారదర్శకంగా అభ్యర్థి ఎంపిక జరిగింది.

# బీసీల లెక్క తేల్చేందుకే.. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ

**(మొదటి పేజి తరువాయి)**

ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని.. మా పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము వెనుకబడ్డామని.. వేరే కులంలో చేర్చాలని విన్నవించారు. బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు. తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు. అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్ , రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం ధర్మారం లో గల మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజీ 9 పుంప్ హౌస్, ప్రాజెక్టు కంట్రోల్ రూం,బండ్ 6 ను, అలాగే గోవిందరావుపేట గ్రామంలోని లచ్చపేట ప్రాజెక్టు ను ఈఎన్సీ అనిల్ , చీఫ్ ఇంజనీర్ సుధాకర్,ఇరిగేషన్ఈఈ అమరేందర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు మిగులు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 90 శాతం పనులు పూర్తయ్యి 10 శాతం అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. 20 కోట్లు వెచ్చించి త్వరలోనే పనులు పూర్తి చేసి రైతులకు 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని రైతులకు లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1737 కోట్లు కేటాయించి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రారంభించారని గుర్తు చేశారు. 2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప గత ప్రభుత్వం కొత్తగా ప్రారంభించి పూర్తి చేసింది ఏమిలేదన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం గంభీరావుపేట మండలం నర్మాల లోని ఎగువ మానేరు నింపేందుకు సింగసముద్రం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి గ్రావిటీ ద్వారా మల్కాపేట రిజార్వాయర్ నుంచి నీటిని తరలిస్తామన్నారు. కలికోట సూరమ్మ చెరువు ద్వారా 43 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గోవిందరావుపేట లో గల లచ్చపేట ప్రాజెక్టు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ లు కిషోర్, వినోద్,శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రభాకర్,గొట్టే రుక్మిణి,నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్,పల్లె రవీందర్ రెడ్డి,వెంగలి వెంకన్న,నుగూరి గణేష్,నాయిని ప్రభాకర్ రెడ్డి,రాస రవీందర్ రెడ్డి,బొత్ర రవీందర్, మానుక సత్యం,ప్రభాకర్ రెడ్డి,పాకాల వినయ్ గౌడ్,భాదవేని బాలరాజు, సదానందం,కుంట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు







# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల పెంపు

**(మొదటి పేజి తరువాయి)**

7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు పెరిగింది. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు పెరిగింది.ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంపు...కాస్మొటిక్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు పెంపు.... 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంపు....బాయ్స్ 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు పెంపు...8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెరిగిందనీ అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్ ,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ,కార్పొరేటర్లు ,ఆర్సివో అంజలి ,ప్రిన్సిపాల్ వేణుగోపాల్ , గురుకుల సిబ్బంది కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎంఐఎం నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య -కోరుట్ల**



ఇటీవల నూతనంగా ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన మహమ్మద్ రఫీ నీఖురేషి అబ్దుల్ హఫీజ్ ఏ ఎం ఐ ఎం యాక్టివ్ సభ్యుడుపూల మాలలు, శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రఫీ మాట్లాడుతూ ఆలిండియా ఎంఐఎం అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ, తెలంగాణ ఎంఐఎం పార్టీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం పార్టీ తెలంగాణ ఇన్చార్జి సమద్ బిన్ అబ్దాద్, ఉమ్మడి జిల్లా కరీంనగర్ ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ గులాం అహ్మద్ లకుఎంఐఎం రఫీ కృతజ్ఞతలు తెలపారూ. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పదవితో ఇంకా భారం పెరిగిందని పార్టీని మరింత ముందుకు తీసుకువెళతానని అలాగే యువకులను ప్రజలను ఇంకా చైతన్యవంత ంతోపార్టీలో చురుకుగా పనిచేసే విధంగా కష్టపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులుఎండి చాంద్ భాయ్, ఎండి ముజాహిద్, అబ్దుల్ రహీం, ఎండి వాజిద్, ఎండి ఫయాజ్ ,ఎండి సల్మాన్, ఎండి కలీం భాయ్, మౌజుద్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్యమల్యాల..**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం భాగంగా మండలంలోని ముత్యంపేట మల్యాల గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే స్టిక్కర్లు వేసిన పలు ఇళ్లను పరిశీలించి ఒక్కరు కూడా తప్పిపోకుండా సర్వే ప్రక్రియను సమగ్రంగా చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారుఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్ తాహసిల్దార్ మునీందర్ ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య -కోరుట్ల**




కార్మికుల హక్కుల కోసం సంక్షేమ పథకాలు అమలు కోసం నాటి నుండి నేటి వరకు నిరంతరం పోరాడే సంస్థ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఈ సందర్భంగా కార్మికుల ఐక్యతతో ఉండి ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని పర్మినెంట్ చేయాలని కోరారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు భవన ఆమాలి, అంగన్వాడి ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులకు పని భద్రత కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెప్పి రానున్న రోజులలో కార్మికులు చైతన్యవంతులై ఉద్యమ పోరాటాల ద్వారా ఐక్య పోరాటాల ద్వారా సాధించుకోవాలని చెప్పి పిలుపునిచ్చారు .ముందుగా కార్మికుల అడ్డ భవన నిర్మానిక నిర్మాణ సంఘం మున్సిపల్ కార్మిక సంఘం హమాలీ కార్మిక సంఘం ఏరియాలలో ఆరున పతాక ఎగరవేసి అమరులైనటువంటి వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు హమాలీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు బీడీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ ఛైర్మన్ కు వినతిపత్రం అందజేసిన

# కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సామాజిక ఆర్థిక విద్య రాజకీయ కోణాలకు అధ్యాయనం, సమస్యల పరిష్కారం కోసం వారి యొక్క స్థితులను పరిశీలించడానికి వివిధ రాజకీయ పార్టీల నుండి కుల సంఘాల నుండి స్వచ్ఛంద సంస్థల నుండి స్వచ్ఛంద కార్యకర్తల నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ద్వారా మైనార్టీ జిల్లా ఛైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కు సంబంధించిన సమస్యల పైన విన్నపము



సమర్పించడం జరిగింది. ఈ విన్నపంలో ముస్లిం మైనార్టీల యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని అదేవిధంగా ప్రభుత్వం నుండి జారీ చేయబడుతున్న వివిధ సంక్షేమ పథకాలలో, ప్రభుత్వ అన్ని విభాగాలలో బీసీఈ సంబంధించిన 4% శాతం ప్రాతినిత్యాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ముస్లిం మైనార్టీల పైన వ్యక్తిగతంగా గుంపులు గుంపులుగా చేరి జరుగుతున్న దాడులను పరిగణలోకి తీసుకొని ముస్లిం మైనార్టీల రక్షణ కొరకు ముస్లిం అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ ఇప్పటివరకు అన్యక్రాంతానికి గురైన ఆస్తులను తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకొని వక్ఫ్ బోర్డ్ కు అప్పగించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం ఛైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సమద్నవాబ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ కలీమ్ జిల్లా అధికారిక ప్రతినిధి ముహమ్మద్ అబ్దుల్ జమీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిహాల్ అహ్మద్, మహమ్మద్ హనీఫ్, మహమ్మద్ ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు.



## కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**సూర్య జమ్మికుంట**

రైల్వే శాఖకు చెందిన విలువైన కాపరువైరును చోరీ చేసిన ఇద్దరు దొంగల్ని జమ్మికుంట పోలీసుల 48 గంటల్లో అరెస్టు చేశారు జమ్మికుంట సిఐ రవి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న రైల్వే శాఖకు చెందిన ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ గోదాంలో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర లక్షల విలువ చేసే 500 ల కేజీ ల కాపర్ వైర్ ను నవంబర్ 29వ తేదీన గోదాం షట్టర్ తాళాలు పగల కొట్టి చోరీ చేశారు జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా 48 గంటల్లో నిందితులను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. బండావతి సందీప్ అనే వ్యక్తి మరో వ్యక్తి బాలు తో కలిసి నవంబర్ 29న సుమారు 5 లక్షల విలువచేసే కాపరువైరును దొంగతనం చేసి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిసింది. దొంగతనం జరిగినట్లు గోడౌన్ ఇంచార్జ్ జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని కేసును చేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం హెడ్ కానిస్టేబుల్ మోహన్ సదయ్య సంపత్ లతోపాటు కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని సిఐ అభినందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల నిర్వహించిన వివిధ క్రీడల జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం, పద్మనగర్, పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గోపిక్రిష్ణ తెలిపారు. ఈనెల 2 నుంచి 4 వరకు మహబూబ్ బాద్ లో తెలంగాణ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో 68వ యస్.జి.యఫ్. అండర్-17 బాల బాలికల బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు జి శ్రేష్ట (9వ తరగతి) యమ్. శ్రీతేజ్ ఎంపికనారు. అదేవిధంగా 68వ యస్.జి.యఫ్. అండర్14 బాలుర కరాటే చాంపియన్ షిప్ పోటీలకు యల్. ప్రీతమ్ చౌహాన్(8వ తరగతి) నెల 2 నుంచి 4 వరకు సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటాడు. అదే విధంగా ఈనెల 2 నుంచి 4 వరకు ఆసిఫాబాద్ లో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో 38 వ సబ్ జూనియర్స్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు పి. రాఘవి.(9 వతరగతి) సి.హెచ్. భువన (8వ తరగతి) విద్యార్థులు పోల్గొంటారని ప్రిన్సిపాల్, తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పారమిత పాపఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ హన్మంతరావు, అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, గోపిక్రిష్ణ, సమన్వయ కర్తలు, నాగరాజు, రాము, భవాని, పి.ఇ.టిలు రాజు మహేష్, సాజన్ , అమరేందర్ లు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల అభ్యర్థులకు త్వరలోనే తీపి కబురు

**- సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**
**- గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిన మాట వాస్తవమే**
**- టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా పరిషత్ కారుణ్య నియామకాలఅభ్యర్థులకు గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని, వారందరికీ సత్వర న్యాయం జరిగే దిశగా సమస్యను మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్తానని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని టీఎన్జీవోస్ భవన్ లో దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పి కారుణ్య నియామక అభ్యర్థులు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను శుక్రవారం కలిశారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశ ఎజెండాలో, జడ్పీ కారుణ్య నియామకాల అంశాన్ని పొందుపరిచే విధంగా మంత్రులతో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి త్వరలో తీపి కబురు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జెడ్పి కారుణ్య నియామక అభ్యర్థులు ఎన్జీవో సంఘ నాయకులు మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సర్దార్ హర్వీందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోటా రామస్వామి, నోముల రాహుల్ రెడ్డి, భాగ్య, సతీష్ , రఘురాం రెడ్డి, సతీష్, విశాల్, నచ్చికేత్, పృధ్వీరాజ్, అజిత్, షాహెబాజ్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ముసుగు తొలగించాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని దళిత సంఘాల ఆధ్వర్యంలో మహనీయులైనటువంటి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహాల ముసుగు తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం తొలగించని ఎడల పెద్ద ఎత్తున అన్ని పార్టీలను కుల సంఘాలను కలుపుకొని ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి విగ్రహాల సాధన కోసం ఎంతటి పోరాటమైనా చేయడానికి సిద్ధమని. కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్రహాల వద్దకు వచ్చి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మేము వారిని కోరినాము వారు ఎవరు కూడా ఈ విగ్రహాల వద్దకు రాలేదు అందుకే రాబోయే రోజుల్లో విగ్రహాల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో వంతడుపుల సంపత్, వడ్లూరి శంకర్, బోయిని తిరుపతి, సంగుపట్ల మల్లేశం, పాశం అశోక్ రెడ్డి, బుర్ర రవీందర్, ఖమ్మం కృష్ణ, అలవాల సంపత్, తూర్పాటి అజయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బిసి కమిషన్ కు వినతి

**సూర్య, చొప్పదండి**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో జిల్లా గౌడ సంఘం నాయకులు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపు, గౌడ కులస్థుల హక్కుల పై వినతి పత్రం సమర్పించారు. సమగ్ర కుల గణన పై ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా కరీంనగర్ కు వచ్చిన బిసి కమిషన్ చైర్మన్ ను కలెక్టరేట్ లో కలిసారు. కల్లుగీతా కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలని గౌడ కులస్తుల ను ఆర్థికంగా ఆదుకోవాలని, గీతా కార్మికుల కోసం ప్రతి ఎకరంలో 10 ఎకరాలు కేటాయించి వన మహోత్సవం ద్వారా తాటి, ఈత చెట్లను ప్రభుత్వం అందించి వనం పెంచడానికి సహకరించాలని, తాటి ఈత నర్సరీలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 10 శాతం ఉన్న రిజర్వేషన్ లను పెంచాలని, 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు పెన్షన్లు అందించాలని, కల్లు గీతా కార్మికులకు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మోపెడ్ లను అందించాలని, ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో నీరా కేఫ్ లను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తళ్లపల్లి హరికుమార్ గౌడ్, జిల్లా గౌడ సంఘం జిల్లా కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, తాల్లపల్లి సంపత్ గౌడ్, పట్టణ అధ్యక్షులు దూలం అంజన్న గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మ ఈశ్వర్ గౌడ్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర నాయకులు గణగోని సత్తయ్య గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపల్లి మహేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్, మార్క రాజు గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలనికి చెందిన మామిడి అనిల్ కుమార్ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జన్మదిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ జిల్లా నాయకులు పోలు రాము, పోలు రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆశిక్ పాషా ,సాయిల్ల రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ రీజియన్ నూతన అకౌంట్స్ ఆఫీసర్ పదవీ బాధ్యతల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రీజియన్ నూతన అకౌంట్స్ ఆఫీసర్ గా శ్రీ జి మనోహర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు కరీంనగర్ రీజియన్ అకౌంట్స్ ఆఫీస్ లో అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) గా పనిచేశారు. చీకోటి వెంకటేశ్వర్లు అకౌంట్స్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందిన తరువాత వారి స్థానంలో వీరు అకౌంట్స్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అకౌంట్స్ ఆఫీస్ సూపర్ వైజర్లు బి. మొగిలి, కిరణ్, ఇతర కార్యాలయ సిబ్బంది నూతన అకౌంట్స్ ఆఫీసర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన అకౌంట్స్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ ) భూపతి రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం చంద్రయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన అకౌంట్స్ ఆఫీసర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆహ్వానిత యోగాసన పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నవంబర్ 2న శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసన పోటీలను బాలబాలికలకు, స్త్రీ పురుషులకు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అభివృద్ధి అధికారి వి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి పోటీలను జిల్లా యువజన క్రీడాశాఖ మరియు జిల్లా యోగ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించనున్నట్లు తెలిపినారు. యోగాసన పోటోలలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు ఈక్రింది విభాగాల వారిగా స్త్రీలు, పురుషులు బాల బాలికల పాల్గొనగలరు. 8 నుండి 17 సంవత్సరాల బాల బాలికలు . 17 నుండి 30 సంవత్సరాల స్త్రీ పురుషులు, 30 నుండి 50 సంవత్సరాల స్త్రీ పురుషులు, 50 సం. రాల పైబడిన వయో వృద్దులు కూడా ఈ యోగాసన పొటోల్లో పాల్గొని వారి ప్రతిభను పదర్శించి జిల్లా స్థాయి యోగసన పోటీలను విజయవంతం చేయగలరు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఉదయం 9 గం.లకు జనన దృవీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలియజేశారు. ఇట్టి ప్రకటన ను మీ అమూల్యమైన దిన పత్రిక నందు ప్రచురించ గలరని మనవి.

# పేదల సంక్షేమమే ఏఐటీయూసీ ధ్యేయం

## - జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్రం

**సూర్య జగిత్యాల**

పేదల సంక్షేమమే ఏఐటియుసి ధ్యేయమని ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముఖ్రం పిలుపునిచ్చారు. 105వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంగడి బజార్‌లో గురువారం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1920, అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కులు, సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, కుదించడం కోడ్స్ గా మార్చడం ద్వారా కార్మికులకు ద్రోహం చేయడమేనని




ఆయన ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా, సుప్రీంకోర్టు తీర్పును సైతం అమలు చేయడం లేదని మండి పడ్డారు.అర కొర వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారంటే ప్రభుత్వాలు ఎవరికి కోసం పని చేస్తున్నాయో కార్మికవర్గం ఆలోచన చేయాలన్నారు. బూర్జువా, భూస్వామ్య, పెట్టుబడీవర్గాల నుండి విముక్తి పొందాలంటే కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలని ముఖరం పునరుద్ఘాటించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను 29 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా విభజించి బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకునే విదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూ అందుకోసం రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్యతతో పెద్ద ఎత్తున హక్కుల సాధన కోసం మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వెన్న మహేష్, వొడ్నాల చందు, రమేష్, శ్రీగాదదేవదాస్, కిరణ్, ఎండి అతిక్, షంషీర్, బేతి జ్యోతి కొరకంటి శ్రీనివాస్, చిన్నయ్య ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన నిరుపేద మహిళలకు ఓ ప్రవాస భారతీయుడు రూ. 50,000 విలువచేసే కుట్టు మిషన్లను పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.జిల్లాలోని ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన జల్లెల కిరణ్ కుమార్ ఖతార్ దేశంలో ఓ కంపెనీకి అసిస్టెంట్ మేనేజర్‌గా ఉన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా గత సంవత్సరం నుండి నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఇప్పటివరకు వందమంది మహిళలకు శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం నిర్వహించిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా వీక్షించిన కిరణ్



కుమార్ కొంతమంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని సంకల్పించి రూ. 50,000 విలువచేసే 6 కుట్టుమిషన్లను తిరుపతి ఫౌండేషన్ ద్వారా కుట్టు శిక్షణ కేంద్రానికి అందించారు. కిరణ్ కుమార్ సూచన మేరకు శిక్షణ పొందిన వారిలో అత్యంత నిరుపేద మహిళలను ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసిన ఆరుగురు మహిళలకు శుక్రవారం శిక్షణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కిరణ్ కుమార్ సోదరుడు మూల శ్రీనివాస్, తిరుపతి ఫౌండేషన్ సభ్యులు మహేష్, తిరుపతి, మల్లికార్జున్, రాజు తదితరుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆవాసం అధ్యక్షులు జిడిగే పురుషోత్తం మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా సమాజంలోని నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అందించి వారిని ఆర్థికంగా ఎదిగేవిధంగా చూడాలనే సంకల్పంతో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను అందజేసిన కిరణ్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు సంపూర్ణ చారి, గౌరీశెట్టి హరీష్, కైలాసం, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ,మల్లేశం, శిక్షకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య ఎండపల్లి**



బైకు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలైన ఘటన గురువారం ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన నాగిర్ల వంశీ (24), గుండ శ్రీనివాస్ అనే యువకులు ఉండేడ గ్రామంలోని తన బందువుల వద్దకు వెళ్లి వేమునూర్ మెయిన్ రోడ్డు వైపు తిరిగి వస్తున్న క్రమంలో ముంజపల్లి గ్రామం నుండి ఉండేడ ఎక్స్ రోడ్డుకు వెళుతున్న బైక్‌ను వెనుక నుండి ఢీకొనగా బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకు వెళ్ళింది.ఈ ఘటనలో వంశీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్సుకి సమాచారం అందించగా 108 సిబ్బంది ఆరే సతీష్, పైలట్ సాన శ్రీనివాస్‌లు ఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రునికి ప్రథమ చికిత్స అందించి 108 అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బసంత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్బన్ బ్యాంకులో లక్ష్మీ పూజలు

**సూర్య జగిత్యాల**



దీపావళి పండుగను పురస్కరించుకొని కరీంనగర్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ జగిత్యాల శాఖలో శుక్రవారం లక్ష్మీ పూజలను ఘనంగా నిర్వహించారు. నూతన పాలకవర్గం అధ్యక్షుడు గడ్డం విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంక్ అభివృద్ధి కోసం నిర్వహించిన ఈ పూజాకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎండి శమియొద్దిన్, సభ్యులు భాస్కర్, సాగర్, ఆంజనేయులు, మంగి రవి, బ్యాంకు సీఈవో శ్రీనివాస్, మేనేజర్ ఎలుక సుధాకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం

**సూర్య, మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్, విలాయతాబాద్ గ్రామాల్లో శుక్రవారం రోజు డ్రై డే ఫ్రై డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో వాడ వాడలో తిరిగి మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ ను చల్లి క్లోరినేషన్ చేశారు.ఇండ్లలో పరిసర ప్రాంతాలు పరిశీలించి కుళాయిలలో నిల్వ ఉన్న నీటిని పారపోశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్ మునుగూరి భాగ్యను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,అంగన్వాడి సూపర్వైజర్ శైనా,అంగన్వాడి టీచర్ లు విజయలక్ష్మి,రేఖ,భాగ్య, రేణుక, వి ఓ లు సత్యం రావు,త్రివేణి,మమత,ఏ ఎన్ ఎం ఊర్మిళ,ఆశాలు బుజ్జమ్మ భాగ్య,వసంత,వాణీ,కారోభర్ లు రాజేంద్ర ప్రసాద్,శేఖర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు శుభ్రం చేసిన మాజి గ్రామ ఉప సర్పంచ్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ గ్రామంలో ఎస్సి కాలనీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో గడ్డి పిచ్చి మొక్కలు ఉండం తో పిల్లలు స్కూల్ కు వెల్లడం ఇబ్బంది పడుతున్నారు. పాములు తిరుగు తుండగా గమనించిన పిల్లలు ఇట్టి విషయం గ్రామ మాజి ఉప సర్పంచ్ కు టీచర్ తెలియజేయగా ఉప సర్పంచ్ హరీష్ తన స్వంత ఖర్చులతో బ్లేడ్ ట్రాక్టర్‌తో పిచ్చి మొక్కలను గడ్డిని శుభ్రం చేయించినాడు. ఆయనతో పాటు గ్రామస్తులు అప్పాల జలెంధర్, పూడూరి సతీష్, రవి వార్డు సభ్యులు పూడూరి రవి, గంగరవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటింటి సర్వే

- సర్వేలో భాగంగా స్టిక్కర్ల అంటివేత
- 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అతికించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్టిక్కర్లు అంటి వేయడం జరుగుతుందన్నారు.కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు ఆర్డీవో ఎల్.జీవాకర్ రెడ్డి,తహసీల్దార్ ఇట్యాల కిషన్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,ఆర్ఐ రాజేందర్ రావు,వార్డ్ సూపర్వైజర్ టిపిఎస్ ప్రవీణ్ కుమార్,వార్డు ఆఫీసర్ జగ్గల్ల రమేష్,ఆర్పి వనిత వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకుపై తండ్రి ఆర్డీవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**



పోషించక, వేధింపులకు గురిచేస్తున్న చిన్నకొడుకయిన పోలీసు కానిస్టేబుల్ పై బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కళ్లెం చిన్నన్న (72)అనే వృద్ధ తండ్రి శుక్రవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ తండ్రి, సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సంఘ ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు,బాలయ్యలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.తన కుమారుడు నరేశ్‌కు ఎకరం న్నర పొలం,9 గుంటల ఇంటి కాడి స్థలం ఇవ్వగా అట్టి స్థలాలు అమ్ముకొన్నాడని,రూ.2 లక్షల 40 వేలు,మరి కొందరి వద్ద అప్పులు చేసి నా చిన్న కొడుకు నరేశ్‌కు ఇప్పించగా 6 ఏళ్ళు పైగా అయినప్పటికీ అట్టి డబ్బులు చెల్లించడం లేదని,అప్పుల వాళ్ళు నాపై కోర్టులో కేసు వేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.అట్టి అప్పుల డబ్బులు వెంటనే ఇప్పిస్తూ,మా భార్యాభర్తలకు పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలని ఆర్డీవో ను వేడుకుంటున్నానన్నారు. ఈ విషయం ఆర్డీవో కేసు నమోదు చేశారని,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తనకు సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.తండ్రి చిన్నన్న వెంట ఆ సంఘ ప్రతినిధులు ప్రకాష్ రావు, విష్వనాథం, సతీష్ రాజ్, ఎం.డి.యాకూబ్, బాలయ్య, పాల్గొన్నారు.

# ఆర్డీవోను సన్మానించిన కౌన్సిలర్లు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల ఆర్డిఓగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో ఎల్ జివాకర్ రెడ్డిని శుక్రవారం కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్డీవోకు మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజనల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. జరగనున్న కుటుంబ సర్వేకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సన్మానించిన వారిలో కౌన్సిలర్లు బలిజ పద్మ రాజారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది సుజాత మురళీధర్,అంబేద్కర్ సంఘ నాయకుడు గోరువంతుల నారాయణ తదితరులు ఉన్నారు.

# సూర్య గ్లోబల్ స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో దీపావళి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి లక్ష్మీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు ప్రాంగణంలో దీపాలు వెలిగించి టపాసులు పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరి చరణ్ రావు, మౌనికరావు, రజితారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 లో 32.70 లక్షల టన్నుల బొగ్గు తీశాం

## - జీఎం నరేంద్ర సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్‌లో 2024-25వ ఆర్థిక సంవత్స రంలో ఏప్రిల్ నుండి అక్టోబర్ నెలాఖరు వరకు 33.65 లక్షల టన్నులకు గాను,32.70 లక్షల టన్నులతో 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించా మని జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయం లో శుక్రవారం బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్ల డించారు. ఓవర్ బర్డెన్(మట్టి) 286.50 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను, 216 లక్షల క్యూబిక్ మీటర్లతో 75 శాతం ఓబిని తొలగించమని తెలిపారు. ఓసీపీ-1 సీహెచ్.పీ, రోడ్డు ద్వారా 44.71 లక్షల బొగ్గును రవాణా చేశామని ఆయన తెలిపారు. అక్టో



బర్ నెలలో ఏరియాకు నిర్దేశించిన 4.39 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.22 లక్షల టన్నులతో 119 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 42.70 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 37.65 లక్షల క్యూబి క్ మీటర్లతో 88 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందన్నారు. 6.04 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదు పరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ అక్టోబర్ నెలలో ఓసీపీ-1 గనికి నిర్దేశించిన 2.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.46 లక్షల టన్నులతో 112 శాతం, ఓసీపీ-2 గనికి నిర్దేశించిన 2.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.76 లక్షల టన్నులతో 126 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింద న్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులం దరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించ డానికి కృషి చేయాలన్నారు.

# ఘనంగా చిన్న జీయర్ తిరునక్షత్ర వేడుకలు

## - వికాస తరంగిణి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**సూర్య-సుల్తానాబాద్**

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామా నుజ జీయర్ స్వామీజీ తిరునక్షత్రమును పురస్క రించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేణుగోపాల స్వామి ఆల యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చిన్న జీయర్ స్వామి చిత్రపటానికి పూలమాలు వేసి మంగళ హారతులతో పూజిం చారు. అనంతరం వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ ప్రతినిధులతో పాటు సభ్యులు, భక్త బృందం కలిసి స్థానిక ప్రధాన మార్గాల్లో ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికాస తరంగి ణి చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లా డుతూ గత 50 సంవత్సరాలుగా చిన్న జీయర్ స్వామి చేస్తున్న సేవలను వివరించారు. జీయర్



స్వామి వివిధ దేశాలలో అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేద పాఠశాలలను ప్రారంభిం చి, పిల్లలకు వేదాన్ని నేర్పిస్తూ భవిష్యత్ తరా లకు మన ఆచార వ్యవహారాలను తెలియజేస్తు న్నారని, అంధులకు సైతం మామూలు విద్యుత్ తో పాటు సాంకేతిక విద్యను ఇతర పరిజ్ఞానాన్ని అందిస్తూ కూడా సమాజంలో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నారని అన్నారు. పలు చోట్ల నిత్య అన్నదానాలు, ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారని కొనియాడారు. అనంతరం సుల్తానా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి, పెరికిద్దే ఆంజనేయస్వామి ఆలయాల అర్చకులు సౌమ్యశ్రీ శ్రావణ్ కుమార్, కొండపలకల అభిలాష్‌తో పాటు వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, గొట్టం మహేష్, శ్రీగిరి శ్రీనివాస కో ఆర్డినేటర్లు సాదుల సునీత, పొది ల్లా రమేష్ , గొట్టం రమేష్ , జలజ, సుభాషిణి, ఉమ,నారాయణ రావు, గసగంటి రవీందర్, శ్రీనివాస్, వడ్లూరి శ్రీకాంత్, పురం శెట్టి రమేష్, శ్రీ చరణ్, శ్రీ వైష్ణవి, హరికృష్ణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రహదారి నిర్మాణం కోసం బండి సంజయ్ కు విన్నపం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి కాల్వ శ్రీరాంపూర్ మీదుగా ఘనపూర్, ములు గు నేషనల్ హైవేకు కలుపుతూ రహ దారి నిర్మాణం చేపట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాసర్ల తిరుపతిరెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ రహదారి నిర్మాణం వల్ల పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలు అభివృద్ధి చెందుతాయని, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని దూర భారం తగ్గుతుందని వివరించారు. గతంలో జగిత్యాల పెద్దపల్లి కాల్వ శ్రీరాంపూర్ టేకుమట్ల ఘన్పూర్ ములుగులను కలుపుతూ నేషనల్ హైవేను నిర్మించాలని ప్రతిపాదన రాష్ట్ర, కేంద్రమంత్రులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రాధాన్యత క్రమంలో అట్టి ప్రతిపాదన పెండింగ్లో ఉన్నదని నేషనల్ హైవే మంజూరైతే కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండల గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంతోపాటు కిష్టంపేట వద్ద మానేరు నదిపై వంతెన నిర్మాణం చేయడం వల్ల ప్రజల ప్రయాణ బాధలు తీరుతాయన్నారు. 2017 లో కిష్టంపేట మానేరు నదిపై వంతెన నిర్మాణానికి "నక్సల్స్ ప్రభా విత గ్రామాల అభివృద్ధి పథకం" కింద 63 కోట్లు మంజూరై ప్రభుత్వ పాల కుల నిర్లక్ష్యం వల్ల నిధులు మళ్లీ వెళ్లాయన్నారు. కావున ఇక్కడి ప్రజల మారుమూల ప్రాంతాల చిరకాల వాంఛ మానేరు నదిపై వంతెన నిర్మాణం తో పాటు నేషనల్ హైవే మంజూరు చేయాలని వినతిపత్రంలో విన్నవించా రు. ఆయనతోపాటు బిజెపి నాయకులు రాగుల రాజ్ కుమార్, ముల్కోజు వెంకటేశ్వర్లు, సల్పాల సదయ్య, నాగుల కుమారస్వామి, కిష్టంపేట్ గ్రామ స్తులు ఉన్నారు.

### నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

**-ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీబీఎస్ఈకి సంబంధించిన నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. 8వ కాలనీ లోని సింగరేణి పాఠశాలను సందర్శించిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించ డం జరిగింది. పాఠశాలలో సీబీఎస్ఈ విద్యకు సంబంధించిన పనుల పురోగతి మరియు పాఠశాల భవనం యొక్క పనుల ను పరిశీలించడం జరి గింది. విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, సమైక్యత, నిజాయితీ, పర్యావరణ పరిరక్షణ మరియు విద్య తో సర్వతోముఖాభి వృద్ధి అనే అంశాలపై ఉపన్యసించారు. అలాగే హిందీ భాష, వ్యాయమ విద్యా గూర్చి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ యన్. సుందర్ రావు, పాల్గొన్నారు.

### తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షురాలుగా శారద

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షురాలుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన సిరిపురం శారదను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో ఉత్తర్వులు పంపారు. కునారం గ్రామాని కి చెందిన స్వచ్ఛంద సేవకురాలు, సమాజ సేవలో ముందుండే పద్మశాలి నిస్వార్థ నాయకురాలు సిరిపురం శారదను నియమిం చినట్లు మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించి నందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా నాయకులకు శారద కృతజ్ఞతలు తెలిపారు. శారద ఎంపిక పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల పలువురు పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### మంథని డివిజన్ యాదవ్ సంఘం అధ్యక్షుడిగా గిరవేన ప్రవీణ్ యాదవ్

**సూర్య, మంథని**



మంథని డివిజన్ యాదవ్ సంఘం యూత్ అధ్యక్షుడిగా గిరవేన ప్రవీణ్ యాదవ్ ను శుక్రవారం నియమిస్తూ పెద్దపల్లి జిల్లా యాదవ సంఘంయూత్ అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవతో పాటు యాదవ్ సంఘం నాయకులు ప్రవీణ్ యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను మంథని డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన జిల్లా అధ్యక్షుడికి, జిల్లా యూత్ అధ్యక్షునికి, యాదవ సంఘం నాయకులకు ప్రవీణ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు ఘనంగా శాలువా తో సన్మానించి పూల బోకే అందించా రు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పొన్నం వెంకన్న గౌడ్, రంగు శ్రీనివాస్, తిరుపతి గౌడ్, కోల నరస గౌడ్, వెంగలి రాజయ్య గౌడ్, గట్టు సతీష్ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రాన్సెస్ తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

**- ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



ఉద్యోగస్తులు పదవి విరమణ అనం తరం తమ శేష జీవితాన్ని కుటుం బ సభ్యులతో ఆనందంగా గడపా లని కాల్వ శ్రీరాంపూర్ ట్రాన్స్ కో ఏ ఈ శ్రీనివాస్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ని విద్యుత్ కార్యాలయంలో సీనియ ర్ లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాన్సెస్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఫ్రాన్సెస్ దంపతులను కార్యాలయ సిబ్బందితో కలిసి శాలువాలతో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగానికి బదిలీలు, పదవి విరమణ తప్పనిసరి ఉంటుందన్నారు. సీనియ ర్ లైన్ ఇన్స్పెక్టర్‌గా ఫ్రాన్సిస్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ఆ విధం గా భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ దొమ్మటి రాజయ్య, లైన్ మెన్‌లు దీన్ దయాల్, రామ్మూర్తి, ఏ ఎల్ ఎం లు ఎం కుమార్, జి కుమార్, సందీ ప్, గరిగంటి కుమార్, తిరుపతి, రాకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలు ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలో రాబోయే 2-3 రోజుల్లో వర్షాలు కురి సే అవకాశం ఉన్నందున, రైతులు తమ వరి పొలం కోతలను వాయిదా వేసి,4రోజుల తర్వాత కోతలను చేపట్టాలని వ్యవసాయాధికారులు బండి ప్రమోద్ కుమార్(పాలకుర్తి), చిందం శ్రీకాంత్(రామగిరి), రామకృ ష్ణ(కమా న్‌పూర్)లు సూచించారు. ఇదివరకు కోసిన రైతులు,పొలం వద్దనే తమ ధాన్యాన్ని టార్పాలిన్‌తో కప్పుకొని తడవకుండా చూసుకోవాలని, జిల్లాలో 3-4 రోజుల తర్వాత పొడి వాతావరణం ఉంటుంది కావున కోతలు నిర్వ హిస్తే వరి ధాన్యాన్ని నిర్దేశించిన తేమ 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టుకు నేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పచ్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే ధాన్యం తరుగుతో రైతాంగం నష్టపోయే అవకాశం ఉంటుందని సూచించారు.

### ఇంటింటా స్టిక్కర్ పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లిలో సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి రాజకీ య,కుల సర్వే గురించి స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని ఎంపీడీఓ జీ. లలిత పరిశీ లించారు. ప్రతి కుటుంబాన్ని గుర్తించి ఆ ఇంటికి స్టిక్కర్ వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శంకర్, కారోబార్ బర్ల భూమయ్య, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలులో సిబ్బంది అత్యుత్సాహం

**- అయోమయంలో ఇంటి యజమాని - నెల వ్యవధిలో ఒకే ఇంటికి రెండుసార్లు ఇంటి పన్ను వసూలు**
**- ఇదేమి చోద్యం అంటున్న ప్రజలు - సిబ్బంది తీరుపై విమర్శలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ప్రజల నుండి పన్నులు వసూలు చేయడంలో సంబంధిత శాఖా సిబ్బంది చూపించే శ్రద్ధ కొన్ని సార్లు ప్రశంసలతో పాటు విమర్శలకు తావిస్తూ ఉంటుంది. సిబ్బంది మధ్య అవగాహనా లోపమో లేక అత్యుత్సాహమే తెలియదు కానీ తాజా సంఘటన పట్ల ప్రజలు ఇదేమో చోద్యం అంటూ అవాక్కవుతున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి ఇంటి పన్ను వసూలు కోసం శుక్రవారం నాడు గ్రామ పంచాయతీ సిబ్బంది 10వ వార్డుకి రాగ లాల్ మహమ్మద్ అనే వ్యక్తి తన ఇంటికి సంబంధించిన మార్చి 31, 2025 వరకు తమ ఇంటి పన్ను బకాయి ఎంత ఉందని అడిగి తెలుసు కొని రూ. 2,491/-



ఇంటి పన్ను చెల్లించి వారి నుండి రశీదు తీసుకున్నాడు. ఇట్టి విషయన్ని తన కుమారునికి తెలుపగా సెప్టెంబర్ 30 న తానూ మార్చి 3, 2025 వరకు సంబంధించిన ఇంటి పన్నును చెల్లించానని రశీదు సైతం సంబంధిత సిబ్బంది ఇచ్చారని చూపడంతో తండ్రి అవాక్కయ్యాడు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ముందు వసూలు చేసిన ఇంటి పన్నుకు సంబంధించిన వివరాలు నమోదు చేయకపోవడం వల్లనే పొరపాటు జరిగినట్లు వారు బదులు ఇచ్చినట్లు సమాచారం ఏది ఏమైనా నెల రోజుల్లో రెండు సార్లు ఇంటి పన్ను వసూలు చేయడం పట్ల సిబ్బంది పని తీరుపై మండల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, దీని వలన సామాన్య జనం ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## కెసిఆర్ పేరు చేరిపిస్తే చెరిగిపోయే పేరు కాదు

**సూర్య సిరిసిల్ల టౌన్**



చేరిపేస్తే చెరిగి పోవడానికి కెసిఆర్ పేరు నల్ల బోర్డుపై సుద్ద ముక్కలతో రాసిన పేరు కాదని, తెలంగాణ ప్రజలు తమ హృదయాల్లో రాసుకున్న పేరని బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణను సాధించిన కేసీఆర్ పేరును తుడిచేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రయత్నిస్తుం దని అన్నారు. ఊహ తెలిసిన పిల్లవాడి నుండి వృద్ధుల వరకు ఎవరిని అడి గిన చెబుతారని కేసీఆర్ అంటేనే తెలంగాణ అని అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత కాలం కెసిఆర్ పేరు నిలిచి ఉంటుందని, మూసి ప్రక్షాళన చేసే ముందు కాంగ్రెస్ నాయకులు వాళ్ళ నోళ్ల ప్రక్షాళన చేసుకుంటే బావుంటుందన్నారు. పథకాలను అమలు చేయడానికి డబ్బులు లేవు కానీ మూసి ప్రక్షాళన కొరకు లక్షన్నర కోట్లు ఎక్కడి నుండి వస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కత్తెర వరుణ్ కుమార్,పంగ మధుకర్,పంగ విష్ణు,వడ్లురి సాయి పాల్గొన్నారు.

## అకాల వర్షానికి అపారనష్టం

**- రైతన్న వరి పంట వెన్ను విరిచిన వాన**
**- తడిసిన వారి ధాన్యపు రాశులు**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుక్రవారం తడిసిపోయింది. కొనుగోలు కేంద్రంలో విక్రయించుకునేందుకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం నానిపోయాయి. ఆరు గల కష్టపడి శ్రమించి పండించిన పంట చేతుకు అందుతున్న వేల కురిసిన అకాల వర్షం రైతన్నల వెన్నును విడిచింది మండల కేంద్రంతో పాటు పలుచోట్ల వరి ధాన్యపు రాశులు ఐకెపి సెంటర్లో తడిసి ముద్దయింది. గాలుల్లో తాకిడికి పంట నీల లాంటిది ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా ఉండేందుకు అగచాట్లు పడ్డారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మద్దతు ధర కోసం మార్కెట్ యార్డ్ ధాన్యం తీసుకువస్తే కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని అలాగే నేలకు ఒరిగిన వరి పంట అధికారులు సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఐకెపి సెంటర్లు ప్రారంభించి చాలా రోజులు అవుతున్నప్పటికీ కనీసం ఒక్క వరి ధాన్యపు లోడ్ కూడా పంపించలేదని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించిన కట్ట లచ్చయ్య

**సూర్య బోయినపల్లి**



ఇటీవలే నూతనంగా నియమితులైన బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపెల్లి లచ్చయ్య, కళ్లపెల్లి సతీష్, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్,రోమల అజయ్‌లకు శాలువాలతో సత్కారించి శుభాకాం క్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కట్ట లచ్చయ్య. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కొడగాని వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కానుకయ్య, కట్ట లచ్చయ్య, సంబ లక్ష్మి రాజ్యం, జోగు రవీందర్, పిట్టల రమేష్, జంగ సత్యం,జగిరి శోభన్, ఏనుగుల ప్రశాంత్, ఎండీ హుస్సేన్, కొలుపుల ప్రవీణ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపెల్లి లచ్చయ్య, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, కళ్లపెల్లి సతీష్, రోమల అజయ్, కాంగ్రెస్ నాయకులు ఎండీ నజీర్, పోరెడ్డి మల్లారెడ్డి, కర్ణాకర్, మహిపాల్ రెడ్డి, రాజేందర్, మండల శ్రీనివాస్, ఎండీ రఫీ, శ్రీనివాస్ రెడ్డి, బోయిని మల్లేశం, జలందర్, కమల్ యాదవ్ పాల్గొన్నారు.

## ఖబర్దార్ అఖిలేష్ రెడ్డి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల అజయ్

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల అజయ్ మాట్లాడుతూ ఖబర్ధార్ అఖిలేష్ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను చంపుతా అని బెదిరించే మొగుడివా నువ్వు, నీకు దమ్ముంటే చొప్పదండి నియోజకవర్గంలో అడుగుపెట్టు, సిస్టమ్ నుండి కాల్ చేస్తే దొరకవు అనుకున్నావా, మా ఎమ్మెల్యే వెంట్రుక కూడా పీకలేవు, నువ్వు మా ఎమ్మెల్యేని బెదిరించడం కాదు ఇప్పుడు మా నుండి ఎలా తప్పించుకోవాలో ఆలోచించు, ఎందుకు ఇవ్వాలిరా నీకు 2 కోట్లు, అవీనీతి ఎమ్మెల్యే అనుకున్నావా మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే గారు. ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా ప్రజాసేవె లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న గొప్ప వ్యక్తి. ఒక్కసారి నియోజకవర్గంలో తెలుసుకో, నీ బెదిరింపులకు భయపడే వారు అనుకున్నావా నువ్వు పొక్కలో పడుకున్న బయటకి లాగి వేటాడే సింహం రా మా ఎమ్మెల్యే ఎవరితో పెట్టుకుంటున్నావో చూసి పెట్టుకోరా అఖిలేష్ ఎమ్మెల్యే ఒక్కమాట చెప్పితే నిన్ను వేటడటానికి 2 లక్షల మంది అభిమానులు రెడీగా వున్నారు. నీకు ఒక మంచి మాట చెప్తా విను నువ్వు వెంటనే వచ్చి ఎమ్మెల్యే కాళ్ళు మొక్కి క్షమాపణలు అడుగు.

## ఇంటింటి కుటుంబ సర్వే తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య బోయినపల్లి**



హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రాజన్న జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలుకాగా, బోయినపల్లి మండల కేంద్రంలోని 11వ వార్డులో చేపట్టిన సర్వేను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేపై అధికారులను ఆరా తీశారు. ఎంపీడీవో జయశీల, ఎంపిఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**



అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆవునూరి భాస్కర్ (28) ఉపాధి నిమిత్తం మూడుసార్లు గల్ఫ్ దేశం వెళ్లి పని దొరకక ఇంటికి తిరిగివచ్చాడు. ఇంటిదగ్గర కూడా ట్రాక్టర్ కొని నష్టాల పాలయ్యాడు. అప్పుల బాధ భరించలేక గురువారం తెల్లవారుజామున పొలం దగ్గర మామిడి చెట్టుకు చీరతో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం తాడూర్, బద్దెనపల్లిలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**- ఎస్సై రమాకాంత్**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయని ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై రమాకాంత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లిలో గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నేర రహిత సమాజం కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## అనాధ వృద్ధుల జీవితాల్లో దీపావళి వెలుగులు

**- మా అనాధ వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలు**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు అభాగ్యులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ దీపావళి పర్వదిన సందర్భంగా, కుటుంబ సభ్యులు నిరాధారణకు లోనై వృద్ధాశ్రమంలో అనాధలుగా కాలం వెళ్లదీస్తున్న దీనుల కళ్ళలో దీపావళి కాంతులు నింపారు. మా అనాధ వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధులతో కలిసి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులుతో దీపావళి పండగ జరిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు. స్వయంగా వృద్ధులకు మిఠాయిలు తినిపించి వారి చేత దీపావళి బాణాసంచ కాల్పించి సంతోషాలు పంచారు.

### సెంటినరీ కాలనీలో వేసవి రాలేదు...

# నీటి ఎద్దడి మాత్రం యధాతదం

## - ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా -పలు రోగాల బారిన పడుతున్న పై క్వార్టర్ల మహిళలు

## - బోరింగ్ లకు మోటార్ లు బిగించడంతో ఇబ్బందులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాం...ఎలాంటి ఇబ్బందులు కల్గించం, కల్గితే ముందు సమస్యలు పరిష్కరిస్తామనే యూనియన్ ల, అధికారుల ఊక దంపుడు మాటలతోనే సరిపోయిందనే వాదన సెంటినరీ కాలనీ వినిపిస్తుంది. గత కొన్ని రోజులుగా ఈ కాలనీ లో చలికాలం కాస్తా ఎండాకాలం గుర్తుకొస్తుంది. నీటి ఎద్దడి తీవ్రమైంది. వేసవి లో కావాల్సిన ఎద్దడి ఇప్పుడే ప్రారంభం అయితే అప్పటి పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. నీటి ఎద్దడి తీవ్రం కావడంతో సెంటినరీ కాలనీ లో ఏకంగా యాజమాన్యం వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేస్తుంది. గోదావరి నది నుండి గోదావరిఖని మీదుగా 8వ కాలనీ పంపు హౌస్ ద్వారా సెంటినరీ కాలనీ కి ప్రతి రోజు 7 లక్షల గ్యాలన్ల నీరు రావాల్సి ఉంటుంది. కాగా పంప్లు, మోటార్లు 8వ కాలనీ పంప్ హౌస్ వద్ద సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గోదావరిఖని, 8వ కాలనీ లో సరిపోయిన నీటిని పంపింగ్ చేసుకున్న తర్వాత, సెంటినరీ కాలనీకి వదలడంతో నీరు సరిపోవడం లేదు. 13 గంటలు రావాల్సిన నీరు 8 గంటలు మాత్రమే రావడంతో నీటి ఎద్దడి తీవ్రమైంది. పంప్, మోటార్ లు కూడా పాత కాలం నాటివి కావడంతో ఎప్పుడు మొరాయిస్తున్నాయి. ఇక దీనికి తోడు సెంటినరీ కాలనీ లో కొందరు బోరింగ్ లకు మోటార్ లు బిగించడం తో కొందరు బోరింగ్ ల వద్దకు వెళ్లే





పరిస్థితి లేదు. ఇక కొన్ని సమయాలలో మురికి నీరు వస్తుంది. అదే విధంగా పై క్వార్టర్ ల వారికే నీటి ఎద్దడి తో నరక యాతన కానవస్తుంది. బిందెలు, క్యాన్లతో నీటిని తీసుకెళ్లడంతో మహిళలకు అనేక రోగాలు వస్తున్నాయి. ఇలా నీటి ఎద్దడి తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటీవల జోన్-1 కి చెందిన మహిళలు ఏ యూనియన్ నాయకుడిని, ఏ రాజకీయ నాయకుడిని జోక్యం లేకుండా నేరుగా జిఎం కార్యాలయం కు వెళ్లి నీటి ఎద్దడి ఇబ్బందులు పై వినతిపత్రం ఇవ్వడం కొసమెరుపు. ఏది ఏమైనా గెలిచిన సంఘాలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కరిం చకపోతే కార్మికుల, వారి కుటుంబాలు తిరుగుబాటు తప్పేటట్లు లేదు.





### జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేను

# ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలోని చిలుకవాడ, పోచమ్మ వాడ, అరవింద్ నగర్ ల లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. వార్డుల్లో, గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ వారికి కేటాయించిన బ్లాకులలోని ప్రతి కుటుంభానికి సంబంధించి షెడ్యుల్ Part-I&II లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, హుందాగా వ్యవహరించి, ప్రతి కుటుంబం నుండి స్పష్టత కల్గిన, నిజాయితీతో కూడిన సమాధానాలను సేకరించాలని, ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశం పై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా



ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపం౯చాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితు ల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ప్రభుత్వము సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత సమ యము లోగా పూర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మెప్మా ఏ. ఓ. శ్రీనివాస్, తహసిల్దార్ , ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా.. దీపావళి పండుగ...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**









# అమ్మాజీ డ్రెస్సెస్ దుకాణంలో అగ్నిప్రమాదం

## - కాలి బూడిదైన రూ 40 లక్షల విలువ గల డ్రెస్సులు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల టవర్ సర్కిల్ లోని సార్గమ్మ వీధిలో అమ్మాజీ డ్రెస్సెస్ దుకాణంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. దుకాణం మూసి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే దుకాణం నుంచి మంటలు ఎగిసిపడటం చూసిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దుకాణం వద్దకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. పక్క దుకాణాలకు వ్యాపించకుండా స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి కారణం తెలియ రాలేదు. సుమారు 40 లక్షలకు పైగా నష్టం వాటిలినట్లు దుకాణ యజమాని తెలిపారు. పక్క దుకాణదారులు బాణాసంచ కాల్చడంతో షట్టర్ కింది నుంచి అగ్గి రవ్వలు పడి ప్రమాదం జరిగిందని దుకాణదారు ఆరోపిస్తున్నాడు. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ - అభిషేక్ మొహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# టిఫిన్ సెంటర్‌లో ఇడ్లిలో బొద్దింక

## - జగిత్యాలలో మరోసారి బయట పడ్డ హెూటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో ఇటీవల ఓ ఉడిపి హెూటల్ లో ఇడ్లిలో జెర్రి కనిపించిన విషయం మరువక ముందే మరోసారి ఇంకో హెూటల్ లో ఇడ్లిలో బొద్దింక కనిపించడంతో హెూటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం మరోసారి బయట పడింది. పట్టణం లోని నటరాజ్ చౌరస్తా లోని ముత్తు టిఫిన్ సెంటర్ లో గురువారం మనోహర్ రెడ్డి అనే వినియోగదారుడు టిఫిన్ చేయడానికి వచ్చి ఇడ్లి ఆర్డర్ చేశాడు. హెూటల్ నిర్వాహకులు ఇచ్చిన ఇడ్లిలో బొద్దింక ను గుర్తించి టిఫిన్ సెంటర్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముందుగా బుకాయించిన హెూటల్ నిర్వాహకులు బొద్దింకను చూసి హుటాహుటిన ఇడ్లిలను చెత్త కుప్పలో పడేశారు. అయితే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు హెూటల్ నిర్వాహకులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే మరోసారి పునరావృతం కావని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# సింగరేణిలో రోజుకు 2 లక్షల 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి

## - అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమీక్షా సమావేశంలో సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల్లో కలిపి రోజుకు కనీసం 2 లక్షల 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, అదే మోతాదులో రవాణాను జరపాలని, ఇందుకు అనుగుణంగా రోజుకు కనీసం 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు కూడా జరగాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం నాయక్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన శుక్రవారం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి పైన ప్రత్యేక సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. వర్ష ప్రభావం పూర్తిగా తగ్గు ముఖం పట్టిన నేపథ్యంలో ప్రతి ఏరియాలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్న ఉత్పత్తితో పాటు ప్రతి నెలకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు కూడా సాధించాలని, దీనికోసం ప్రణాళికబద్ధంగా ముందుకు పోవాలన్నారు. ప్రతి గనికి రోజువారి లక్ష్యాలు నిర్దేశించుకుని బొగ్గు ఉత్పత్తి సాధించా లని, దీనికోసం యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. మిగిలిన ఐదు నెలల కాలంలో గైర్హాజరును పూర్తిగా తగ్గించాలని పూర్తిస్థాయిలో మానవ వనరులు మరియు యంత్ర వినియోగం జరగా లని కోరారు. రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలన్నారు. ప్రతి ఏరియా జనరల్ మేనేజర్‌తో అక్కడి సమస్య లపై చర్చించి నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ప్రతి ఏరియా జనరల్ మేనేజర్ తో అక్కడి సమస్యలపై చర్చించి నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఇటీవల రెండు ఉద్యోగ నోటి



ఫికేషన్ల ద్వారా ఎంపికైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మరియు సిబ్బందికి త్వరలో అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వడం జరుగుతుం దని, నవంబర్ రెండో వారం కల్లా ఏరియాలకు కేటాయించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన పర్సనల్ విభాగం అధికారులను ఆదేశిం చారు. పర్సనల్ విభాగం అధికారులతో మాట్లా డుతూ ఇటీవల రెండు ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లో ఎంపికైన మైనింగ్, మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీర్లను మరియు టెక్నీషి యన్లను నవంబర్ 10వ తేదీలోగా ఏరియాలకు కేటాయించాలని ఆదేశించారు. ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఏరియాల లో రక్షణకు సంబంధించిన అధికారుల కొరత లేకుండా చూడాలని ఆయన డైరెక్టర్లను కోరారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకుకు సంబం ధించి ఇప్పటికే అన్ని రకాల అనుమతులు సాధించామని, ప్రస్తుతం 130 ఎకరాల అటవీ భూమిలో ఉన్న చెట్ల లెక్కింపును అటవీ శాఖ వారు ప్రారంభించారని, ఇది పూర్తయిన వెంటనే చెట్లను తొలగించి, తరలించే పని రెండు నెలల్లో పూర్తవుతుందని, కనుక జనవరి నెల నుంచి నైనీ బ్లాక్ లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాలని ఆదేశించారు. దీనికి ముందే అక్కడ కోల్ బంక ర్, పవర్ సబ్ స్టేషన్, జనరేటర్ వంటివి నెలకొ ల్పడానికి అలాగే బొగ్గు రవాణాకు సంబంధిం చిన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అలాగే సింగరేణిలో ఈ ఏడాది ప్రారంభించాల్సి ఉన్న కొత్తగూడెం వీ.కే.ఓపెన్ కాస్ట్ గని, ఇల్లందు రొంపేడు ఓపెన్ కాస్ట్ గని, రామగుండం కోల్ మైన్, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధిం చిన ఏర్పాట్లపై కూడా ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కొత్త గనులకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మిషన్ మైనింగ్ గనుల పని తీరును కూడా సమీక్షించా రు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం మరియు ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పి పి అండ్ పర్సనల్) జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్.డి. ఎం.సుభాని, జీఎం (మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం (సిపిపి) మనోహర్, కొత్తగూడెం కార్పొ రేట్ నుంచి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అన్ని ఏరియాల నుంచి ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

# మంథని ఖబ్రస్తాన్, ఈద్గా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య మంథని**

మంథని మునిసిపల్ పట్టణంలోని ఖబ్రిస్థాన్ మరి యు ఈద్గా కమిటీ నూతన కార్య వర్గాన్ని ఎన్ను కున్నారు. మైనారిటీ ప్రజలు, పెద్దలు, యువకు లందరు కమిటీ చైర్మన్ గా ఎండి.ఖాజా మొయి నుద్దీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని, తదుపరి పూర్తి కమిటీ బాధ్యతలు తీసుకున్నాక వైస్ చైర్మన్‌గా ఏజాజ్ మొహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఎండి. అక్బర్ అలీ, కార్యదర్శిగా సయ్యద్ జహంగీర్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ పర్వేజ్ మరియు ఎండి. గౌస్, ట్రెజరర్ ఇఫ్తిఖార్ అలీ,లీగల్ అడ్వై జర్ గా న్యాయవాది మహబూబ్ అలీ బేగ్, సయ్యద్ సిరాజుద్దిన్ ను నియమించుకుని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఫాతిహా ప్రార్థనల అనంతరం మస్జిద్ కమిటీ గౌరవ పెద్దలు నూతన చైర్మన్ ఎండి. ఖాజా మొయినుద్దీన్ మరియు వైస్ చైర్మన్ ను సత్కరిం చి ఘనంగా



సన్మానించారు.చైర్మన్ ఖాజా మొయినుద్దీన్ మరి యు వైస్ చైర్మన్ ఎజాజ్ మాట్లాడుతూ తమపై పూర్తి నమ్మకం, విశ్వాసం తో బాధ్యతలు అప్ప గించిన మస్జిద్ కమిటీ కి మరియు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ పూర్వీకులను స్మరించుకోవడానికి సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రానున్న రోజుల్లో ఖబ్రిస్థాన్ మరియు ఈద్గాను అద్భుతమై న ప్రణాళిక రూపొందించి గౌరవ ఐ.టి.శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్ళి అభివృద్ధి దిశగా ముందుకి వెళ్తామని తెలియజేస్తున్నాము. అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు మైనారిటీలపై చిత్తశుద్ధి లేకుండా అభివృద్ధి చేయడంలో వెనక్కి నెట్టివేసారు అని తెలియజేశారు. కాబట్టి దఫాల వారీగా స్థానిక మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, పురపాలక కమీషనర్ మనో హర్ సహకారంతో చిత్తశుద్ధితో అభివృద్ధి చేసి మంథని నియోజక వర్గ ప్రాంతంలోనే మోడల్ ఖబ్రిస్థాన్ మరియు ఈద్గాను చూపెడతామని తెలియజేశా రు.ఇట్టి కార్యక్రమంలో సదర్ ఫయా జ్ అధ్యక్ష తన జామే మస్జిద్ మాజీ అధ్యక్షుడు సాబిర్ పాషా,ప్రస్తుత ఉపాధ్యక్షులు ఖాజా మొయి నుద్దీన్ (మలేరియా బాబు భాయ్), టి పి సి సి మైనారి టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.జమీల్ అహ్మద్, మహమూద్ ఖాన్, మంజూర్, అద్నాన్,షాజెబ్, దద్దు, సద్దాం, ముజీబ్,ఇమ్రాన్,పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈనెల 3న ఆదివారం నిర్వహించ తలపెట్టిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయం అన్నారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లా డుతూ సమావేశానికి ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పేర్కొ న్నారు. ఈసందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో కాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రామగిరి మండలం అధ్యక్షులు చీటి సందీప్, సికింద్రాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు యువత అధ్యక్షులు బాలకృష్ణ, పూదరి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మార్చండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిసి కమిషన్ చర్చ గోష్టి నిర్వహిం చడం జరిగింది. బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో బీసీ-డీ నుంచి బీసీ-ఏ కావాలని కోరారు. అప్పుడే మన ముదిరాజుల సంఖ్య తెలు స్తుంది. బీసీ కమిషన్ దాని వలన మనకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెరిగి మనకు అవకాశాలు పెరుగుతాయని, కాబట్టి విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా అవకాశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కాబట్టి కచ్చితంగా రేపు జరగబోయే ఆరో తారీకు నుంచి బీసీ కులగణన లో కచ్చితంగా ముదిరాజులమని చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్దపల్లి జిల్లా ఉపాధ్య క్షులు తీగల సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి పిడుగు నరసయ్య, కమాన్ పూర్ మండల అధ్యక్షుడు పిడుగు భీమలింగు, పిడుగు శంకర్, మబ్బు శంకర్, చొప్పరి సది, రాచకొండ రాయమల్లు, గుర్రాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తాం

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బాబు**

**సూర్య ముత్తారం**



ముత్తారం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యా ర్థినిలకు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందిస్తామని ఐటీ, పరి శ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నా రు. ముత్తారం కస్తూర్బా గాంధీ పాఠశా లలో విద్యార్థినీలు అస్వస్థతకు గురువైన విషయం తెలిసినదే. అస్వస్థతకు గురై హైదరాబాద్ అపోలో హాస్పటల్లో చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థినీలు రక్షిత, రేవతి, సునీత విద్యార్థినులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. పూర్తిగా కోలుకున్న అనంత రం విద్యార్థులను ఇంటికి పంపిస్తా మని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ప్రభుత్వ చీఫ్ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడ పల్లి గ్రామానికి చెందిన ఆసంపల్లి మహేం దర్ డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యా యుడిగా కొలువు సాధించారు. ఈ సందర్భంగా అసంపెల్లి మహేందర్‌ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్‌లు శాలువా కప్పి సన్మానించి అభినందించా రు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులను ఉత్తమ బోధన అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగంటి రవి,రామగల్ల సురేష్, శ్రీనివాస్, దర్శనాల రాజ నర్సు, కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ లో చేరిన రాజమల్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామా నికి చెందిన కార్మిక నాయకుడు పెర్క రాజమల్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి రాజమ ల్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏఐఎఫ్ బీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోటీ పడి విజయం సాధించేలా పని చేయాలని నాయకులకు సురేందర్ రెడ్డి సూచించారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీనిజ ఎంపిక

**సూర్య-సుల్తానాబాద్**

మండలంలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని బి. శ్రీనిజ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ గిరిజ తెలిపారు. ఈనెల 30న ఆల్ ఫోర్స్, కొత్తపల్లిలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీనిజ, ఈ నెల 2 నుండి ఆసిఫాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయు రాలు ఎర్రవెల్లి స్వప్న రావు శ్రీనిజ ను అభినందించారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర ముత్యాలు గౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నాగేపల్లి ఆలయ కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా వేగోళపు అంజయ్య గౌడ్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ లుగా ఎర్రం శంకర్,గొల్లపెల్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శులుగా నాడెం శ్రీనివాస్, పోలు మదుకర్, కార్యదర్శిగా పొన్నం రమాదేవి, కోశాధికారిగా బాద్రపు శ్రీనివాస్, సభ్యులుగా మాటేటి మహేష్, బొల్లంపెల్లి మల్లయ్య, చింతం మహేందర్, మొల్లు రాజు, వేగో ళపు రాయమల్లు, తీగల సది, మట్ట ప్రశాంత్, గద్దల కుమార్, మాచిడి వెంకన్న, మాదాసి భద్రయ్య, తీగల పెద్ద లింగయ్య, వేగోళపు సమ్మయ్య లను ఎన్నుకున్నారు.

# నాయి బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రధాని

## - నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్

**సూర్య జగిత్యాల**



దేశంలో మొట్ట మొదటిసారి నాయీబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పెంచేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని జగిత్యాల జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ కొనియాడారు. నాయీబ్రాహ్మణ కులవృత్తిపై కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయీబ్రాహ్మణులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మా సమాజానికి ఇస్తున్న గుర్తింపుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా తెలంగాణా లోని దేవాలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని సూచించారు. నాయీ బ్రాహ్మణ జాతీబిడ్డ గౌరవపడేలా విశ్వకర్మ జయంతి సందర్భంగా నాయీబ్రాహ్మణ సమాజానికి సంబంధించిన పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్రిపల్లి గంగ రాజం,ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మద్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు చిట్యాల కిష్టయ్య, కొమురవెల్లి భూపతి, మూడ పెల్లి అంజయ్య, కొదురుపాక నారాయణ, పెండెం గంగారం (బండి), రాచమల్ల లక్ష్మణ్, బత్తుల మల్లేశం, పెండెం గంగారం, పెండెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

## - భక్తిశ్రద్ధలతో పూజలు, వ్రతాలు

**సూర్య, హుజురాబాద్**

దీపావళి పర్వదిన వేడుకలు గురు, శుక్రవారాల లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆశ్వీయుజ మాసంలో అమా వాస్య రోజున నరక చతుర్దశి, శుక్రవారం రోజు న దీపావళి పండుగ వేడుకలు ప్రజలు సాంప్రదాయ రీతిలో జరుపుకున్నారు. ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసి దీపాలతో ఇంటిముందు అలంకరింపజేశారు. గురువారం రోజున లక్ష్మీ పూజలు నిర్వహించారు. పూజ సందర్భంగా తమ బంధువులను, కుటుంబ సభ్యులను, స్నేహితులను పిలిచి వారికి మిఠాయిలు, కానుకలు అందించారు. సాయంత్రం పిల్లలు, పెద్దలు కలిసి టపాకాయలు కాల్చారు. శుక్రవారం కేదారేశ్వర వ్రతాలతో పాటు లక్ష్మీ పూజలు నిర్వహించారు. శుక్రవారం వ్రతాన్ని ముగించకూడదు కాబట్టి శనివారం వ్రతాన్ని కదిలిస్తారు. ఈ సందర్భంగా దేవాలయా లకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి టపాకాయలను కాల్చారు. ప్రతి ఇంటి ముందు దీపాలతో కాంతులు వెదజల్లాయి.





# ఫ్లోరింగ్ నిర్మాణ పనులను పర్య వేక్షించిన జువ్వాడి

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతన మైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సీసీ ఫ్లోరింగ్ నిర్మాణం కోసం ఎస్డిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయిం చిన జువ్వాడి నర్సింగరావు అట్టి నిధులు పది లక్షల రూపాయలతో చేపట్టిన సిసి ఫ్లోరింగ్ నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయకపోగా ఇటీవల పట్టణ ప్రజల సహకారంతో విష్వక్సేన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, గత పాలకులు అభివృద్ధి చేశామని చెప్పుకోవడమే తప్ప ఎలాంటి అభివృద్ధికి ఆలయం నోచుకోలేదని అంతేకాకుండా త్వరలోనే తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. కళ్యాణ మండప అభివృద్ధి కోసం 60 లక్షల నిధులు మంజూరు కాపడ్డాయని త్వరలోనే టెండర్ ప్రక్రియ ద్వారా పనులు ప్రారంభించి ఏడాది తిరిగేలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్, వాసం అజయ్, ఆర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీ పూర్ విద్యార్థిని

**సూర్య, రాయికల్**



ఈ నెల 4వ తారీఖున కరీంనగర్ లోని స్పోర్ట్ స్కూల్ లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17బాలికల అథ్లెటిక్స్ పోటీలకు అల్లీ పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అనుష జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో షార్ట్ పుట్ లో ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం. శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# అడ్రియాల గనిలో 3.36 లక్షల టన్నుల బొగ్గు తీశాం

## - జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**




అడ్రియాల గనిలో 2024-25వ ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు 3.38 లక్షల టన్నులకు గాను, 3.36 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తితో 99 శాతం సాధించామని జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 3.26 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేశామని తెలిపారు. అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను తెలియజేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి అక్టోబర్ నెలలో నిర్దేశించిన 0.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.26 లక్షల టన్నులతో, 315 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీ వర్కర్లు గా ఉద్యోగం లో చేరుతున్న వారు సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# ఆర్జీ-2 జిఎం ను కలిసిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ జిఎం కార్యాలయం లో జిఎం ఎల్.వి.సూర్యనారాయణ ను ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ సమావేశమయ్యా రు. 8 ఇంక్లైన్ కాలనీలోని సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సిబిఎస్ఈ విద్యకు సంబందించిన పనుల పురోగతి మరియు పాఠశాల భవనం యొక్క పనులను పురోభివృద్ధిపై చర్చించారు. పాఠశాల భవనం యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండ శ్రీనివాస్‌ను జిఎం ఎల్.వి.సూర్యనారా యణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఐటీ మేనేజర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**



జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా నవంబర్ 1వ తేది నుండి 30 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు లకు ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు

## - అంజలీ మీడియా చైర్మన్ కూచన రాజు వెల్లడి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



అంజలీ మీడియా గ్రూపు, అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఎంపికయ్యారని అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతిలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశామని అందులో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నాం కిషన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించామని ఆయనతో పాటు జగిత్యాల జిల్లానుండి మరో ఐదుగురు అవార్డులు అందుకొనున్నారని వారు చెప్పారు. జగిత్యాలలో శుక్రవారం రాజు, నాగజ్యోతిలు వివరాలు వెల్లడించారు. జిల్లా లోని బుగ్గారంకు చెందిననక్క రాజు ఆధ్యాత్మిక, విద్య రంగంలో విశిష్ట సేవా లందిస్తున్నందున ఆయనకు కాకతీయ మహానంది అవార్డు,ట్రక్ సింగర్ మాన్యం రవికుమార్,ఆపదలో ఉన్నవారికి రక్త దానాలు చేయిస్తూ,తాను చేస్తున్న చింత సుధీర్, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కోరుట్లకు చెందిన గాండ్ల మధురిమ,జగిత్యాలకు చెందిన పడాల మమత, రక్తదానాలు చేయించడంలో ధాతలను ప్రోత్సహిస్తున్న కోరుట్ల గణేష్ లు అవార్డులు తీసుకుంటున్నారని వివరించారు. హన్మంకొండలోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామని రాజు, నాగజ్యోతిలు వివరించారు.

# మాలలఐక్యత మహా పాదయాత్ర కరపత్రిక ఆవిష్కరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో మాలల ఐక్యత సమ్మేళ సభ కన్వీనర్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్, మాల మహానాడు సంఘ జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ కలిసి అక్టోబర్ 25 నుండి డిసెంబర్ 1 వరకు కొనసాగుతున్న మాలల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ, తేదీన మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్ జిల్లా లోని మాలల్లందరితో ఆత్మీయ,ఐక్యత సమ్మేళన సభ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మంటపం లో నిర్వహించనున్నామని తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఎస్సి, ఎస్టీ ల ఐక్యతను దెబ్బ తీసి రాజ్యాధికారానికి దూరం చేయాలనే కుట్ర లో బాగంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని నెత్తిన పెట్టుకొని మోస్తున్న చీకటి విషయాలను ప్రలందరికి తెలియజేయాలనే దృఢ సంకల్పంతో మాలల మహా పాదయాత్ర భద్రాచలంలో అక్టోబర్ 25తేది న ప్రారంబమైనదని తెలిపారు. డిసెంబర్ 1 వరకు 1000 కి.మీటర్లు నడిచే దానిలో భాగంగా నవంబర్ 10న, కరీంనగర్ జిల్లా కేంద్రం గుండా సాగనున్నందున జిల్లా కేంద్రంలోని మాలలతో పాటు, 16మండలాల పరిధిలోని అన్ని గ్రామాల మాలలందరూ ఘనంగా స్వాగతిస్తూ ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,కార్యదర్శి తాళ్ళ వెంకటేష్, ఉస్మానియా విద్యార్థి పండుగ భాను తేజ,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, కో-ఆర్డినేటర్ దామెరె సత్యం, గిరి, అర్నకొండ అధ్యక్షుడు కాటం శంకర్, గొలిపెల్లీ మోహన్, సంబోజీ రాజేష్, ఆంజనేయులు, నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.